తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

RNI . TELTEL / 2022 / 83463

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

12 మే 2024

సంపుటి : 01

సంచిక : 344

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ప్రచారం ముగియడంతో 144 సెక్షన్ అమలు

- 13న ఎన్నిక..జూన్ 4న కౌంటింగ్
- నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దు
- ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారానికి నో
- స్థానికేతరులు ఆయా ప్రాంతాలు విడిచి వెళ్లాలి
- పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి
- కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 232 పోలింగ్ కేంద్రాలు
- ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ అనుసంధానం
- ఇప్పటి వరకు రూ.320 కోట్ల నగదు సీజ్
- పోలింగ్ విధుల్లో లక్ష 90 వేల మంది సిబ్బంది
- 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,

లోక్ సభ ఎన్నిక నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. ఆ తరవాత తెలంగాణ రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఆరు గంటల నుంచి ప్రచారం చేయొద్దని తేల్చి చెప్పారు. జూన్ 1వ తేది సాయంత్రం 6.30 నిమిషాల వరకు 144 సెక్షన్ -మిగతా 2 లో

# రాష్ట్ర ప్రగతిని పక్కన పెట్టిన సీఎం



- కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోబోతోంది
- ఎక్కడా ప్రజాస్పందన లేకుండా సభల నిర్వహణ
- నా రాజకీయ అనుభవంతో చెబుతున్నా..మేం గెలుస్తున్నాం
- కాంగ్రెస్, బిజెపిలకన్నా మాకే ఎక్కువ సీట్లు వస్తాయి
- చిల్లర రాజకీయాలతో అభాసుపాలు చేస్తున్నారు
- మీడియా సమావేశంలో కెసిఆర్ వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించబోతోందని, ఆ పార్టీపై ప్రజల ఆగ్రహంతో ఉన్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పాలనలో విఫలం అయ్యారని, చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచించడం లేదన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్ తక్కువ దృష్టి పెట్టిందని,అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఏయే రంగాల్లో ఏం చేయబోతున్నారో చెప్పలేదు. -మిగతా 2 లో



## కరెంట్ కష్టాలంటూ కెసిఆర్ మొసలి కన్నీరు

- కాళేశ్వరం గొప్ప ప్రాజెక్టా
- గోదావరి నీళ్లు సముద్రం పాలయినా పట్టదా
- మిషన్ భగీరథ డొల్లతనంపై అసత్యాలు ఎందుకు
- కాలు విరిగితే ప్రజల వద్దకు ఎలా వెళ్లగలిగారు
- కెసిఆర్‌ను ప్రజలు ఎంతమాత్రం నమ్మబోరు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



## కాంగ్రెస్‌కు ప్రతిపక్షహోదా కూడా దక్కదు

- ఎన్‌డిఎ కూటమి 400 సీట్లు గెలుస్తోంది
- ఒడిషాలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తున్నాం
- ఒడిషా ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి

తరంగాలు-భువనేశ్వర్,

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ప్రధాని మోడీ ఘాటుగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మే ఒడిశాలో కీలకమైన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లలో ఎన్డీయే గెలువనుందని, విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు. జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్‌కు విపక్షంలో -మిగతా 2 లో



## ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే కెసిఆర్‌దే రాజ్యం

-పార్లమెంటులో మన గళం వినిపించాలి

-హుజూరాబాద్ ప్రచారంలో కెటిఆర్ పిలుపు

కరీంనగర్,

తెలంగాణ కోసం కొట్లాడేటోళ్లు పార్లమెంటులో ఉండాలని, మన గళం వినిపించాలంటే బిఆర్ఎస్ ఎంపిలు గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ నుంచి బి. వినోద్‌ను గెలిపిస్తే గట్టిగా -మిగతా 2 లో

# బిజెపి వస్తే మళ్లీ నిరంకుశ విధానాలు

- రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి లక్ష్యం
- నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- రిజర్వేషన్లు తొలగించడమే కర్తవ్యం
- హిందూ-ముస్లింలు కొట్టాడుంటే ఆనందించే పార్టీ
- పటాన్చెరు ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

తరంగాలు-హైదరాబాద్,

దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో భాజపా ఈ ఎన్నికల్లో ముందుకెళ్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. పటాన్‌చెరులో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు -మిగతా 2 లో



## బిజెపిది విభజించు పాలించు విధానం



-రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నాలు

-పేదల కోసం కంటితుడుపు చర్యలు

-అసెంబ్లీలో మాదిరే పార్లమెంట్‌లోనూ కాంగ్రెస్‌కు ఓటేయాలి

-తాండూరు సభలో ప్రియాంక పిలుపు

-పార్లమెంట్‌లో కాంగ్రెస్ బలం పెరగాలన్న సిఎం రేవంత్

తరంగాలు-తాండూరు,

రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగించాలని దేశంలో ప్రయత్నం జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో పేదలను ఆదుకునే పథకాలేవీ ఉండవని చెప్పారు. రైతుల, నిరుపేదలు, మహిళల కోసం ఆ ప్రభుత్వం ఏమీ చేయదన్నారు. -మిగతా 2 లో

## కాంగ్రెస్ కు ఏటీఎం లా తెలంగాణ

-అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

-కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా



వనపర్తి

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణను కాంగ్రెస్ కు ఏటీఎంలా మార్చారని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఆరు నెలలైనా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీకి ఏటీవ్ంలా మార్చిన అవినీతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ -మిగతా 2 లో

# రాష్ట్ర ప్రగతిని పక్కన పెట్టిన సిఎం

(మొదటి తరువాయి)

అమూల్య సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వెచ్చిస్తున్నారు. అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల చేసి, ప్రతిపక్షంపై విమర్శలు చేశారు. రాష్ట్ర పురోగతి గురించి అసలు మాట్లాడలేదు. ఆ వైఫల్యమే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించబోతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. అది ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కనిపిస్తుంది. రాజకీయ అనుభవం తోనే ఇది చెబుతున్నా. అధికారంలో ఉన్న పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ వస్తే, సరూర్‌నగర్ స్టేడియంలో అభాసుపాలయ్యారు. మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన జరిగిన సభకు కనీసం మూడు వేల మంది కూడా రాలేదు. సీఎం సభల్లోనూ ఖాళీ కుర్చీలు దర్శన మిచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న చొరవ ఇప్పుడు కనించలేదు. రాష్ట్రం దివాలా తీసిందనే వ్యాఖ్యలు ఏ ముఖ్యమంత్రి చేయడు. అది రాష్ట్రానికి దీర్ఘకాలికంగా ప్రయోజనాలు దెబ్బతీస్తుందని భారాస అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు కాటేయబోతున్నారని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని కాటేయడం ఖాయం.. అందులో ఎలాంటి అనుమానం లేదు.. ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 17 రోజుల బస్సు యాత్ర చేపట్టాను. ఆ తర్వాత జనం నుంచి వచ్చిన స్పందనలు, మధ్యాహ్నం సమయంలో జనం ఇచ్చిన సమాచారం ద్వారా తెలుస్తున్నది ఏందంటే ఈ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలను మించి ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ అద్భుతంగా గెలవబోతుంది. ఇందులో సందేహం లేదు. ఈ రెండు ప్రభుత్వాల ఆచరణ, అవలంబించిన తప్పుడు విధానాలు ప్రజల్లోకి వెళ్లాయి. వాటిని మేం చెప్పగలిగాం. దాని ఫలితమే బీఆర్ఎస్ అద్భుతమైన విజయం సాధించబోతుంది అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అర్భక ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం చాలా తప్పులు చేసింది. ఎప్పుడు కానీ ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం మారి వేరే ప్రభుత్వం కొలువు దీరినప్పుడు గత ప్రభుత్వం ఏ విధానాలో అవలంబించిందో అంతర్గ సమీక్షలు చేసి మెరుగైన పనితనం చూపించాలి. ఇది సహజంగా కనిపించేదే. భిన్నంగా అసహజమైన పద్ధతుల్లో ఒక పాలసీ లేకుండా, రైతులు, ఇండస్ట్రీ, పవర్, ఇరిగేషన్ సెక్టార్‌ను పక్కన పెట్టి అమూల్యమైన సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వేస్ట్ చేశారు. శాసనసభలో కూడా చిలిపి ప్రయత్నాలు చేశారని అన్నారు. ప్రజలు చాలా ఆగ్రహంతో ఉన్నారు. ఆ ఆగ్రహంతో పార్టీని ముంచేయడం ఖాయం అని కేసీఆర్ అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మీద కోపంతో తమ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్ ఆపలేదు కదా..? ఆ రెండు పథకాలకు అదనపు నిధులు కేటాయించి ముందుకు తీసుకెళ్లామని కేసీఆర్ తెలిపారు. ఈ రెండు పథకాల వల్ల ఎంతో మందికి లబ్ది చేకూరిందని కేసీఆర్ స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆశించే దృష్ట్యా రాష్ట్రం బాగుందని చెప్పాలి. నేను సీఎం అయ్యాక తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పి నిరూపించాను. ధనిక రాష్ట్రమని చెబుతూ ఆ దిశగా పయనిస్తూ అద్భుత విజయం సాధించాను. శాసనసభలో శ్వేతపత్రాలతో తప్పుడు అంకెలు, లెక్కలతో కాలయాపన చేసి భంగపడ్డారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు అనేక వ్యవస్థలు చాలా చక్కగా పని చేశాయని కేసీఆర్ పేర్కొన్నారు.

# బిజెపి వస్తే మళ్లీ నిరంకుశ విధానాలు

(మొదటి తరువాయి)

లక్ష మెజారిటీతో మధును గెలిపించాలని కోరారు. బిజెపికి పిచ్చిపట్టిందని,హిందూ ముస్లింలు పొడుకుని రక్తం పారిస్తే తద్వారా ఆ పార్టీ సీట్లను గెలుచుకోచూస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెదక్ ప్రాంతంలో మౌళిక వసతులు సరిగా లేవని, ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ జరగాలన్న, ముదిరాజ్ కులస్తులను బిసి-డి గ్రూప్ నుంచి బిసి-ఏ గ్రూపులోకి మారాలన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలని భాజపా యత్నిస్తోందని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలుంటేనే పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. భారాస హయాంలో పటాన్‌చెరు ప్రాంతంలో అభివృద్ధి జరగలేదన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫ్రంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. పటాన్ చెరు ఒక మినీ ఇండియా అని అన్నారు. అన్ని కులాలు,మతాలకు అతీతంగా దేశానికే ఉత్పత్తిని అందిస్తోంది పారిశ్రామిక వాడ. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ నీళ్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి వేలాద మంది రైతులను మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లో నిండా ముంచిన దుర్మార్గుడని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా ఉంటూనే కేసీఆర్ మళ్లీ ఎంపీగా కొట్లాడటం విడ్డూరమన్నారు. వందల కోట్ల రూపాయలు కేసీఆర్‌కు, హరీశ్ కు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకు ఇచ్చేందేమీ లేదన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..ఇవేవీ తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. బీజేపీ హిందూ,ముస్లీం ఒట్లను చీల్చి రక్తంలో ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మెదక్ అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు రావాలన్నారు. నీలం మధును మెదక్ నుంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల గొంతుకును పార్లమెంట్ కు పంపించాలని పిలుపు నిచ్చారు.

# కరెంట్ కష్టాలంటూ కెసిఆర్ మొసలి కన్నీరు

- కాళేశ్వరం గొప్ప ప్రాజెక్టా
- గోదావరి నీళ్లు సముద్రం పాలయినా పట్టదా
- మిషన్ భగీరథ డొల్లతనంపై అసత్యాలు ఎందుకు
- కాలు విరిగితే ప్రజల వద్దకు ఎలా వెళ్లగలిగారు
- కెసిఆర్‌ను ప్రజలు ఎంతమాత్రం

తరంగాలు-ఖమ్మం,

కృష్ణా జలాల కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఏపీ సీఎం జగన్ కుట్ర పన్నారని.. అందుకే తన దోస్తు కోసం ఆంధ్ర ప్రాంతానికి ఆ నీటిని వదిలేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అద్భుతంగా కట్టానని కేసీఆర్ చెప్పుకుంటాడని.. కానీ ఆ ప్రాజెక్ట్ నిర్మాణ లోపం కారణంగానే గోదావరి నీళ్లు సముద్రంలో కలవడం లేదా అని ప్రశ్నించారు. గోదావరి మీద కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం లోపం కారణంగా రెండు పిల్లర్లు కుంగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రంలో నీటి సమస్యలతో రైతులు, కరెంట్ కష్టాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కేసీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ద్వజమెత్తారు. తాగునీరు విషయానికి వస్తే మిషన్ భగీరథ అద్భుతంగా కట్టాననీ, ఆ నీళ్లను మినరల్ వాటర్‌లా అందిస్తా అన్నారు కానీ.. ఆ పథకం ఎందుకు ఉపయోగపడటం లేదని అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పుకొచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిషన్ భగీరథలో కమీషన్లకు కక్కుర్తి పడి నీటి లభ్యత లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంతో మిషన్ భగీరథ నీళ్లు అందించలేక పోతున్నామని అన్నారు. తిరిగి ఆ నెపాన్ని కాంగ్రెస్ పార్టీ మీద కేసీఆర్ నెడుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరితే.. కాలు విరిగిందని.. ఆ నొప్పి కారణంగా రానని చెప్పిన కేసీఆర్, నల్లగొండ రైతుల వద్దకు ఎలా వెళ్లారని ప్రశ్నించారు. అసెంబ్లీకి వస్తే కేసీఆర్ బంఢారం బయట పడుతుందని రాలేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే ప్రచారానికి కేసీఆర్ వెళ్లి తనకు 12 ఎంపీ సీట్లు ఇస్తే మళ్లీ తెలంగాణలో అధికారంలోకి వస్తానని చెబుతూ.. పగటి కలలు కంటున్నాడని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు.ప్రజలు మొన్నటి ఎన్నికల్లో మీకు ఎంత మెజార్టీ ఇచ్చారో తెలుసుకోవాలన్నారు. కేసీఆర్‌కు కాంగ్రెస్ మీద దుమ్మెత్తి పోయడం తప్పా, ప్రజలకు ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. ఖమ్మం ప్రచారానికి వచ్చిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేస్తానని చెప్పారని.. ఏ పార్టీ నుంచి నామాను కేంద్రమంత్రి చేస్తారని నిలదీశారు. దేశంలో 543 ఎంపీ సీట్లు ఉంటే ఆయన గెలిచే సీట్లు ఎన్ని అని ప్రశ్నించారు. ఇండియా కూటమిలో బీఆర్ఎస్ పార్టీని వేలు కూడా పెట్టనివ్వం, ఆయన ఇంటిమీద వాలిన కాకిని కూడా తమ ఇళ్ల మీద వాలనివ్వమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

## కాంగ్రెస్‌కు ప్రతిపక్షహోదా కూడా దక్కదు

(మొదటి తరువాయి)

కూ 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి‘ అని మోదీ అన్నారు. ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనమీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 ఏళ్ల క్రితం ఈరోజే అటల్ బిహార్ వాజ్‌పేయి ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణమైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్ దగ్గర కూడా అణుశక్తి ఉందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమమని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్‌సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించలేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజల ఓటు చాలా ముఖ్యమని, మీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బీజేపీ అభ్యర్థి విజయానికి సహకరించాలని మోదీ పిలుపునిచ్చారు.

## బిజెపిది విభజించు పాలించు విధానం

(మొదటి తరువాయి)

ఉత్తర్‌ప్రదేశ్‌లో గ్యాస్ సిలిండర్ రూ.1200 ఉందని, తెలంగాణలో రూ.500కే ఇస్తున్నామని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ప్రియాంక ప్రసంగించారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. భాజపా పాలనలో పేదలపై వేసే పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. పేద రైతులు రూ.50 వేలు, రూ.లక్ష రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారికి రుణమాఫీ చేసేందుకు భాజపా సర్కార్ అంగీకరించదు. కానీ, బడా వ్యాపారులకు మాత్రం భాజపా సర్కార్ రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసింది. కీలకమైన సంస్థలను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని ఆడిస్తోంది. ప్రజలు ఎలా బతుకుతున్నారో తెలుసుకునే ప్రయత్నాన్ని మోదీ ఎప్పుడూ చేయరు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం వచ్చి ధర్మం అనే నినాదం ఎత్తుకుంటారు. ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టి ఓట్లు వేయించుకుంటారు. కాంగ్రెస్‌పై భాజపా నేతలు ఎన్నో అబద్దాలు చెప్తున్నారు. కాంగ్రెస్ కొందరి ఆస్తులు గుంజుకొని మరో వర్గానికి ఇస్తుందని భాజపా దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మోదీ దానిని రాయలేదు. మన పూర్వీకులు ఎంతో కృషి చేసి భావితరాల కోసం రూపొందించారు. రాజ్యాంగమే మనకు ఎన్నో అవకాశాలు కల్పించింది. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది రాజ్యాంగం మాత్రమే. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని మరోసారి చాటి చెప్పాలి.

## ప్రచారం ముగియడంతో 144 సెక్షన్ అమలు

(మొదటి తరువాయి)

ఉంటుందని వివరించారు. మే 13వ తేదీన కొన్ని సంస్థలు సెలవు ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఆ రోజు సెలవు ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్, హోటళ్లలో ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు వెళ్లి పోవాలని వికాస్ రాజ్ సూచించారు. పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. 160 కేంద్ర కంపెనీల బలగాలు రాష్ట్రంలో ఇప్పటికే మోహరించాయని వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి 20 వేల పోలీస్ బలగాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని వివరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 232 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ ఉంటుందని, వాటిని సీఈఓ ఆఫీస్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుందని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రూ.320 కోట్ల నగదు ఇప్పటి వరకు సీజ్ చేశామని వివరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై 8600 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. లక్ష 90 వేల మంది పోలింగ్ విధుల్లో పాల్గొంటున్నారని వివరించారు. వచ్చే 48 గంటల పాటు వచ్చే ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని వివరించారు. బల్క్ మెసేజ్‌లు సాయంత్రం 6 గంటల నుంచి ఆపాలని తేల్చి చెప్పారు. లక్ష 88 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇప్పటి వరకు పోల్ అయ్యాయని తేల్చి చెప్పారు. 21 వేల 680 మంది ఓటర్లు హోం ఓటింగ్ వేసుకున్నారని వికాస్ రాజ్ తెలిపారు. 328 పోలింగ్ కేంద్రాలను ఏజెన్సీ ఏరియాల్లో ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూడు పోలింగ్ కేంద్రంలో అత్యల్ప ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇక పోలింగ్‌కి ఒక్క రోజు మాత్రమే సమయం ఉంది. ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటి వరకు 400 కోట్లకు పైగా విలువగల డబ్బు, మద్యం, వస్తువులను సీజ్ చేసింది. ఎన్నికల నిఘా, భద్రత కోసం రాష్ట్ర పోలీసులతో పాటు, 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా పెట్టింది. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు పాల్గొననున్నారు.

## ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే కెసిఆర్‌దే రాజ్యం

(మొదటి తరువాయి)

కొట్లాడుతాడని అన్నారు. అలాగే బిఆర్ఎస్ ఎంపిలు ఎక్కువమంది గెలిస్తే మళ్లీ కెసిఆర్ రాజ్యం వస్తుందని అన్నారు. ఇప్పుడు పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ జరుగుతోందని కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో బండి సంజయ్ గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల తరఫున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని తెలిపారు.కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ పై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మత పిచ్చి ఉన్నోడు..ఎంపీగా అవసరమా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. పదేళ్ళలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని మండిపడ్డారు. మే11వ తేదీ శనివారం హుజురాబాద్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు.అయోధ్య గుడి కట్టినం ఓటయ్యాలని బీజేపీ నాయకులు అంటున్నారని.. మరి, కేసీఆర్ కూడా యాదాద్రి గుడి, ఆధునిక గుడులు, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కేటీఆర్ చెప్పారు. హ్యాండ్లూమ్, పవర్ లూం బోర్డులను రద్దు చేశారని విమర్శించారు.

## కాంగ్రెస్ కు ఏటీఎం లా తెలంగాణ

(మొదటి తరువాయి)

పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగిన విజయసంకల్ప సభకు కేంద్ర హెూం శాఖ, సహకార మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని, డిసెంబర్ 9 న చేస్తానన్న రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లుగా ఎస్సీ , ఎస్టీ , ఓబీసీ వర్గాల వ్యతిరేకమని, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచి 60 ఏళ్లు అధికారంలో ఉన్నా భారతరత్న ఇవ్వలేదని కానీ బిజెపి పార్టీ అంబేద్కర్ కు సముచిత గౌరవంతో భారతరత్న పురస్కారాన్ని అందజేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్నాథ్ కోవింద్ ను రాష్ట్రపతిగా ఎంపిక చేశారని, మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ పాలనలో దళిత జాతికి కేవలం 41 వేల కోట్ల నిధులు కేటాయిస్తే , ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూ.185000 కోట్లు కేటాయించారని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ పాలన సాగుతుందని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు అభివృద్ధికై రూ. 820 కోట్లతో కల్వకుర్తి - కొల్లాపూర్ జాతీయ రహదారి, రూ. 1100 కోట్లతో సోమశిల సిద్దేశ్వరం ఐకాన్ కేబుల్ వంతెన , అచ్చంపేట నల్లమల ప్రాంతం పర్యాటక రంగ అభివృద్ధికై నరేంద్ర మోడీ బృహత్తర ప్రణాళికను మంజూరు చేయబోతున్నారని, భద్రాచలం, జోగులాంబ, వరంగల్ రామప్ప రుద్రేశ్వర దేవాలయం అభివృద్ధి, పర్యాటక రంగం అభివృద్ధికి కేంద్రం ప్రసాద్ స్కీం ద్వారా వందల కోట్ల నిధులు విడుదల చేయనుందని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా 2,15,000 మందికి ఐదు లక్షల నగదు రహిత వైద్య సదుపాయం, 33000 మంది మాతృమూర్తులకు ఉజ్వల యోజన ద్వారా ఉచిత సిలిండర్ పంపిణీ, రెండు లక్షల రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏడాదికి రూ.6వేలు పెట్టుబడి సాయం అందుతుందని పేర్కొన్నారు. అనునిత్యం ఉగ్రదాడులతో అట్టుడికిన జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు తో ఉగ్రవాదులు టెర్రరిస్టులను అంతం చేశారని, త్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళల గౌరవాన్ని పెంపొందిస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికారంలోకి వస్తే త్రిపుల్ తలాఖ్ మళ్ళీ తీసుకొస్తుందని హామీ ఇచ్చిందని ఆయన అన్నారు.

# ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలి





**-బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలు**
**-చివరి రోజు హోరెత్తిన ప్రచారం**
**-తాండ్రను గెలిపించాలని పెద్ద ఎత్తున నినాదాలు**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఖమ్మం పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులకు ఓట్లు వేశారని ఈ ఒక్కసారి బిజెపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో, మండలాల్లో,గ్రామాల్లో బిజెపి, టిడిపి, జనసేన, ఎంఆర్పిఎస్ సంయుక్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్ లో పార్టీ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ గుర్తు అయిన కారు రిపేర్ కు వచ్చిందని దాన్ని ఖమ్మం మున్నేటిలో వెయ్యాలని పిలుపునిచ్చారు. భారతదేశం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే మరోసారి మోడీ ప్రధాని కావాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ అభ్యర్థి వినోద్ రావు మచ్చలేని వ్యక్తి. నీతి నిజాయితీ గల తాండ్రను ఖమ్మం అభ్యర్థిగా ప్రధానమంత్రి మోడీ పంపించారని తెలిపారు. ఆయనకు ఓటు వేస్తే మీరు మోడీకి ఓటు వేసినట్లేనని అన్నారు.బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. రాజకీయ స్పీచ్ లు అంటే తెలియని నాకు మీ ఆదర అభిమానులు, నాయకుల సలహాలు సూచనలు ఈ ఎన్నికల ప్రచారాన్ని సక్సెస్ చేసినట్లు తెలిపారు
మోడీ సైనికుడిల మీ దూతల పని చేస్తా నని చెప్పారు. ములకలపల్లి మండలం తిమ్మంపేట (సొంతూరు), ఖమ్మం నగరం లో ఉండి ఇక నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. మోడీ ఆధ్వర్యంలో మరో 30 ఏళ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కొద్ది గంటల్లో పోలింగ్ ఉందని మీరే ఎంపీ అభ్యర్థి అనుకొని ప్రచారం చేయాలని బిజెపి టిడిపి జనసేన ఎంఆర్పిఎస్ శ్రేణులకు సూచించారు. పోలింగ్ రోజున ఉదయం మొదటి రెండు గంటలోనే ఓటు వేసి, ఇతరులతో ఓటు వేయించాలని సూచించారు. ఈ ఓటు మీదే మన భవిష్యత్తు ఆధారపడి ఉందని ఓటర్లకు తెలియజేయాలని ఆయా పార్టీ శ్రేణులను ఎంపీ అభ్యర్థి రావు కోరారు. టిడిపి తో నడిచింది కొంతైన ఎంతో దూరం నడిచిన అనుభవం ఏర్పడిందన్నారు. ఈ అవకాశం మళ్ళీ రాదని ప్రతి ఒక్కరు కమలం పువ్వు పై గుర్తు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.నా ధైర్యం.. నా బలగం మీరు.. దేశం మొత్తం చూస్తున్నది ఖమ్మం వైపు. కమల వికాసం గురించి చర్చ జరుగుతోంది. ప్రధాన మంత్రి ఆఫీస్ కూడా ఆరా తీస్తోంది.మోడీ సైనికుడుగా మీ దూతగా పని చేస్తా.ఇక్కడి సమస్యలు డిల్లీ కి తీసుకెళ్లి పరిష్కరిస్తా. ఒక పక్క 18 గంటలు పని చేసి మోడీ ఉన్నారు, వారి కుటుంబంలో ఎవరు లేరు. కాంగ్రెస్ లో తల్లి, కొడుకు, కుమారుడు , భార్య , వియ్యంకుల రాజకీయాల నడుస్తున్నాయి. మోడీదీ భారతదేశమే కుటుంబంగా పాలన సాగుతుందన్నారు. ఒక పక్క దేశం బాగుపడుతుంటే ఖమ్మం ఏ పాపం చేసింది పది ఏళ్ల నుంచి అభివృద్ధి లేదన్నారు. మధిర సత్తుపల్లి పాల్వంచ కొత్తగూడెం తదితర నియోజకవర్గాల్లో విద్య, ఉపాధి అవకాశాలు కూడా లేవన్నారు. మన దగ్గర ఫుల్ టాలెంట్ ఉంది. ఇంటి నుంచి పని చేయవచ్చు. ఎంపీ నిర్లక్ష్యంతోనే ఇక్కడ అభివృద్ధి జరగలేదు. నన్ను గెలిపిస్తే నాకు తెలిసిన 30, 40 పెద్ద కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా. మహిళలు, రైతులు ను మోసం చేసి వారు ఇంత వరకూ బాగు పడలేదన్నారు. మే 13 కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులకు అవకాశం ఇచ్చారని ఈ ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, పార్లమెంట్ ఇంచార్జ్ నంబూరి రామలింగేశ్వర రావు, దేవకి వాసుదేవరావు, అంజయ్య, శారద, దొంగల సత్యనారాయణ, ఉదయ్ ప్రతాప్, నున్నా రవి, పిల్లల మర్రి, వెంకట్, తాజ్ నోత్ భద్రం, కొణతం లక్ష్మీనారాయణ, కుమిలి శ్రీనివాస్, గుత్తా వెంకయ్య, మందా సరస్వతి, దొడ్డ అరుణ మరియు జిల్లా మండల నాయకులు, టిడిపి నాయకులు హరీష్, రాజరాజేశ్వరి ఎమ్మార్పీఎస్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జై బీజేపీ జై మోదీ జీ

**-ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్**


**తరంగాలు–ఆమనగల్లు**



ఈరోజు ఆమనగల్లు మున్సిపాలిటీ కేంద్రంలో సాకిబండతాండ , ఎర్రబీక్య తాండా, నుచ్చగుట్ట తాండా, వెములకుంట, బరోనిభావి తాండలో 197వ బూతులో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది 3వ సారి నరేంద్రమోదీ ని ప్రధానమంత్రి గా గెలిపించాలని అదేవిదంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో భరత్ ప్రసాద్ ని అఖండ మెజారిటీ తో గెలిపించి 400 సీట్స్ లో మనం కూడా ఉండి మన ప్రాంతాని అభివృద్ధి పర్చుకోవాలని ప్రజలకి తెలుపడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ నాయకులు తెలంగాణ బిజెపి పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రవిరాథోడ్, బూత్ అద్యక్షుడు నంగ్రియా, సీనియర్ లీడర్ పత్య నాయక్, రమేష్, శివరాం, బాలు, హనుమంతు,హరిలాల్, గణేష్, శీను, శ్రీకాంత్ బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## జీడిమెట్ల పారిశ్రామిక వాడలో స్వల్ప అగ్నిప్రమాదం

**తరంగాలు–జీడిమెట్ల**




దూలపల్లి,జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఫ్యాబ్రికేషన్ కంపెనీ స్వల్ప అగ్నిప్రమాదం. వెల్డింగ్ చేస్తున్న సమయంలో నిప్పురవ్వలు పడి అగ్ని ప్రమాదం. వెంటనే స్పందించి మంటలను ఆర్పేసిన కార్మికులు.. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో వేసవికాలం వచ్చిందంటే చాలు..ఎక్కడినుండి ఏ అగ్నిప్రమాదం సంబవిస్తుందోనని జీడిమెట్ల పరిసరప్రాంతాల వాసులు బిక్కుబిక్కుమంటూ బ్రతకాల్సిన పరస్థితి.. దూలపల్లి లోని ఓ ఫ్యాబ్రికేషన్ కంపెనీ లో పని నిమిత్తం వెల్డింగ్ చేస్తున్న సమయంలో నిప్పురవ్వలు ఎగిరిపడడంతో కంపెనీలోని మెటీరియల్ కు అగ్నిప్రమాదం సంభవించింది.. మంటలను కంపెనీ సిబ్బంది చాకచక్యంతో మంటలను అదుపుచేసి కంపెనీని కాపాడారు..ఈ ఘటన లో కొంతమేర ఆస్తినష్టం సంబవించింది..కానిఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు..ఈ అగ్ని ప్రమాద ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

# శాంతి భద్రతల నడుమ పోలింగ్ జరగాలి

**-పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**
**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**




శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.లోకసభ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్.. తదితర ఎన్నికల విధులపై సిబ్బందికి పోలీస్ కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండటంతో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలపై పోలీస్ సిబ్బందితో వీడియో కన్ఫరెన్స్ ద్వారా వివరించారు.

**ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..**

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల్లో తమకు కేటాయించిన విధులను సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రెండు రోజుల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వుండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రలోభాలకు సంబంధించిన ఏమైనా సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రూట్ మొబైల్ పార్టీలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అప్రమత్తంగా వుండాలని, ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కారించాలని సూచించారు.పోలింగ్ రోజు ఓటర్లు క్యూ లైనులో వుండేలా చూసుకోవాలని, నిషేధిత వస్తువులు పోలింగ్ బూత్ లోనికి తీసుకెళ్లకుండా, మర్యాదగా నడుచుకోవాలని సూచించారు.ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికల విధి విధానాలు, నియమ నిబంధనలు, సంబంధిత చట్టాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది కేటాయించిన ప్రాంతాల నుండి వెళ్లకుండా వుండాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్,ఏఎస్పీ అవినాష్ కుమార్,ఏసీపీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని అవినీతి బిఆర్ఎస్ ను ఓడించండి

**-కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను గెలిపించండి**
**-జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్....**

**తరంగాలు /సంగెం**



గీసుగొండ మండలం. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు యాట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యావత్ యువతను మోసం చేసింది అదే విధంగా ఎల్ఐసి మరియు రైల్వే విమానశ్రయం లాంటి దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని ప్రవేట్ పరం చేశారు అదేవిధంగా విదేశీ బ్యాంకుల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని తీసి ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్ లో వేస్తానని మోసం చేశారు విద్య వైద్యానికి ప్రాధాన్యత లేదు మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లను దండుకోవాలని ప్రయత్నం చేస్తుంది కాబట్టి ఒక వైపున యువతను కార్మికులను రైతులను ప్రభుత్వ రంగ సంస్థలను యావత్ ప్రజలను మోసం చేసిన బిజెపిని అదేవిధంగా మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ ను ఓడించాలని పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థిని అభ్యర్థులను గెలిపించాలని సాయిలి ప్రభాకర్ కోరారు

# 12 గుర్తింపు కార్డులలో ఏ కార్డు చూపించైనా ఓటు వేయవచ్చు

**-ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి పి గౌతం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**




ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి.ఐ.డి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలియజేశారు.

# 4లక్షల నగదు పట్టివేత...



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

పార్లమెంట్ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదును తీసుకువెళుతున్న వ్యక్తి నుంచి 4లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం వర్ధన్నపేట మండలం డిసీ తండా వద్ద గల ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా స్టేషన్ ఘన్పూర్ కు చెందిన పండ్ల వ్యాపారి మామిడాల జయరాం ఎలాంటి ఆధారాలు లేకుండా నాలుగు లక్షల రూపాయలు తీసుకెళ్తుండగా ఆ నగదును సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కేసీఆర్ ది పదవీ వ్యామోహం

-మా సర్కార్ ను కూలుస్తానంటావా
-ఈ లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు.. జాగ్రత్తా
-హిందువుల తాళిబొట్లు ముస్లింలకు ఇస్తామంటూ దుష్ప్రచారం
-కాంగ్రెస్ మత రాజకీయాలు చేయదు,సెక్యులర్ నినాదం
-బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారట ప్రజలు ఆలోచించాలి
-జైల్లో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు బీజేపీతో కేసీఆర్ లాలూచీ
-నామాను.. కేంద్ర మంత్రిని ఎలా చేస్తావు
-ఖమ్మంలో ఆయనకు కనీసం డిపాజిట్ కూడా రాదు.
-రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం..రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందా
-కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో రెవెన్యూ మంత్రి పొంగలేటి






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది పదవీ వ్యామోహం అని, ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుతుక్కుగా ఓడించినా ఇంకా బుద్ధి రాలేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలూ ఒకటేనని విమర్శించారు. ఎన్నికల ప్రచార చివరి రోజైన శనివారం కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురా%శీ% రెడ్డి, మిత్రపక్ష పార్టీల నాయకులతో కలిసి కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్వాక%శీ%తోనే నేడు రాష్ట్రంలో నీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. కేసీఆర్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే మాట్లాడతారని చెప్పారు. ఆయన హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు.. ఆ ప్రభుత్వ కాలంలోనే కుంగిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పగటిపూటేమో బీజేపీపై విమర్శలు చేస్తూ.. రాత్రి అయ్యాక ఆ పార్టీ పెద్దలతో కూర్చొని.. మంతనాలు జరుపుతారని తెలిపారు. నిరుద్యోగుల బాధ, రైతుల కష్టాలు, మహిళాల ఆవేదన ఎప్పుడూ పట్టించుకోలేదని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఘోరంగా ఓడిపోయి, సొంత నియోజకవర్గంలో కూడా గెలవలేక ఫామ్ హౌస్ కే పరిమితమయ్యాడని అన్నారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కర్రుని ఎర్రగా కాల్చి వాత పెట్టడం ఖాయమని విమర్శించారు.

**పదివేల పుస్తకాలు చదివిండంట.. అసెంబ్లీ కేమో రాడంట**

రూ. 1,000 కోట్లు ఖర్చుపెట్టి.. జాతీయ పార్టీ కోసం దుబారా చేశాడని, ఇక్కడి ప్రజల సొమ్మును పట్టుకెళ్ళి పొరుగు రాష్ట్రాలలో ప్రచార ఆర్భాటంతో వృధా చేశాడని మంత్రి పొంగులేటి అన్నారు.పదివేల పుస్తకాలు చదివినా,అని గొప్పలు చెప్పుకునే ఓ మేధావి.. అసెంబ్లీకి ఎందుకు రావు అని ప్రశ్నించారు. స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించినా.తుంటి విరిగిందని సాకు చెబుతూ హైదరాబాద్ లో తన ఇంటి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అసెంబ్లీకి రాలేదు కానీ.. బస్సు యాత్ర పేరిట కర్ర పట్టుకుని .. జిల్లాలు దాటి ఎలా తిరుగుతున్నావని విమర్శించారు. నల్లగొండ, ఖమ్మం మీటింగ్ లకు రావడానికి.. తుంటి నొప్పి రాలేదా దొరా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తానంటూ.. వాగారని, ప్రజా ప్రభుత్వాన్ని టచ్ కూడా చేయలేరని పొంగులేటి అన్నారు.

**కాళేశ్వరం పై నోరు మెదపడు**

కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే ఎవరూ కట్టలేరని కేసీఆర్ గొప్పలు చెప్పాడని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీటలు వారి కుంగిపోయిందని, ఆ ప్రాజెక్టులో నీరు కిందికి లీక్ అయిపోతుంటే.. కనీస%శీ% స్పందించలేదని మంత్రి పొంగలేటి అన్నారు. లక్షలాది మంది రైతుల పంటలు ఎండిపోతున్నా, వారి తప్పులకు ప్రజలకు ఎక్కడ క్షమాపణ చెప్పాల్సి వస్తుందోనని, కాంగ్రెస్ వచ్చింది తాగునీటి కష్టాలు వచ్చాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను వృథా చేయడమే కాదు.. కృష్ణా జలాలను పొరుగు రాష్ట్రం ఆంధ్రాకు మళ్ళించి.. మన రైతులను గోసపెట్టాడని తెలిపారు. ఆ నిందను కప్పిపుచ్చుకొని.. కాంగ్రెస్ ప్రభుత్వం పై నెడుతున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. బస్సు యాత్రలో కాళేశ్వరం.. కుంగిన మేడిగడ్డ బ్యారేజ్ కి ఆరు కిలోమీటర్ల దూరంలోనే ఉన్నా దానిని పరిశీలించే ధైర్యం చేయలేదని విమర్శించారు. జైల్లో ఉన్న బిడ్డను, దోచుకున్న ఆస్తులను కాపాడుకునేందుకు బీజేపీతో చీకటి ఒప్పందం ఖమ్మం పర్యటనకు వచ్చి నామాను గెలిపిస్తే కేంద్రమంత్రిని చేస్తానని అన్నాడని, బీజేపీతో వారి బంధం బయట పెట్టుకున్నాడని మంత్రి పొంగులేటి తెలిపారు. నామాకు ఇక్కడ డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. మీ జాతీయ పార్టీ ఏమైంది చంద్రశేఖర రావూ..? అంటూ ప్రశ్నించారు. 540 స్థానాల్లో అభ్యర్థులు నిలబెట్టే దమ్ము ఆయనకు లేదని, తమ ఇండియా కూటమిలో కనీసం వేలు కూడా పెట్టనివ్వమని హెచ్చరించారు. ఢిల్లీ లికర్ స్కాం లో ఇరుక్కొని జైల్లో **ఉన్న తన బిడ్డను కాపాడుకునేందుకు..**

ధరణి ఆసరాగా..హైదరాబాద్ చుట్టుపక్కల దోచుకున్న వందల ఎకరాలు, ప్రాజెక్టుల ద్వారా దాచుకున్న వందల కోట్లను కాపాడుకునేందుకు..బీజేపీ పెద్దలతో రాత్రిపూట చీకటి ఒప్పందం చేసుకుంటున్నారని విమర్శించారు. హిందువుల మంగళసూత్రాలు తెంచి ముస్లింలకు ఇస్తారని దుష్ప్రచారం ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితిలో ఉందని, ఈసారి గనక మోదీ పొరపాటున వస్తే.. రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేస్తారని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీజేపీ పెద్దలు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. హిందువుల తాళిబొట్లు తెంచి ముస్లిం, క్రైస్తవ మహిళలకు ఇస్తారని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాముల వారి పేరిట కూడా.. రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు.బీజేపీని ప్రజలు నమ్మొద్దని, త్యాగాల కుటుంబమైన రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని అన్నారు. బీజేపీ లాగా మనకు మత రాజకీయాలు తెలియదని, మన మతం కాంగ్రెస్ మతం అని, ప్రజలందరి సంక్షేమం కోరే సెక్యులర్ మతం అని పొంగులేటి అన్నారు. ఇండియా కూటమి ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని.. రాహుల్ తల్చుకుంటే గతంలోని రెండుసార్లు ప్రధాని అయ్యే వారిని, ఈసారి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ ని ప్రధాని చేసుకుందామని, ఇక్కడ మన రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

**4.50లక్షల ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకుందాం**

ఈ మొదటి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకుందామని, ఎన్నికల కోడ్ ముగిశాక తాను, మంత్రులు స్వయంగా భూమి పూజ కార్యక్రమాలకు హాజరవుతారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఏ పల్లెలో కూడా ఇల్లు, ఇంటి స్థలం లేని పేదవారు లేకుండా కాంగ్రెస్ పరిపాలన ఉంటుందని అభయమిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్,టీడీపీ నేత కూరపాటి వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, సీపీఐ నాయకులు జానీ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో మల్లు రవి గెలిపించాలి

### -ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్



**తరంగాలు-ఆమనగల్లు**

రేపు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నాగర్ కర్నూలు స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎంగలి ప్రసాద్ కోరారు స్థానిక సంకటొని పల్లి గ్రామంలో మాజీ ఎంపిపి ధనుంజయతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన గ్రామంలో రచ్చకట్ట వద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసాద్, ధనుంజయ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని దేశంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అందుకే ప్రజలంతా హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు పతనం ఖాయం

### -బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్..

**తరంగాలు /సంగెం**



గీసుగొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ మొగిలిచెర్ల లో బిజెపి డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచేర్ల, గోపాల్ రెడ్డి నగర్,పోగుల ఆగయ్య నగర్, రెడ్డి పాలెం,లో ఉన్నటువంటి 133,134,135,136,140 పోలింగ్ బూత్ లలో అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ డమ్మీ ఈవీఎం మిషన్లో ఓటు ఎలా వేయాలో, ఈవీయం మిషన్లో ఆరూరి రమేష్ గుర్తు 1వ నెంబర్ వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మూడు నెలల క్రితం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో ఉన్న కాంగ్రెస్,బి ఆర్ ఎస్ గ్రాఫ్ ఇప్పటి ఎంపీ ఎన్నికల లో మొత్తం పడిపోయిందని అన్నారు. రాష్ట్రంలో ఎవరున్నా భారతదేశంలో మాత్రం నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలే అంటున్నారని అన్నారు. మొన్న ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చక , ప్రజలు నమ్మక తెలంగాణ ముఖ్యమంత్రి దేవతలపై ప్రమాణాలు చేయడం ఎంత విడ్డూరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొర్లు దండాలు పెట్టిన ఇదివరకు ఉన్న ఎంపీ సీట్లను కాపాడుకోలేరని దుయ్యబట్టారు.కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు ఈ ఎంపీ ఎన్నికల తర్వాత పతనం కావడం ఖాయమని జోష్యం చెప్పారు. ఆరూరి రమేష్ గెలుపు కోసం ప్రతి బిజెపి కార్యకర్త భారతదేశ సరిహద్దు సైనికుల వలె పనిచేయాలని, ఆరూరి రమేష్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రజకులు బట్టలు ఇస్త్రీ చేస్తున్న ఇస్త్రీ పెట్టతో జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివ కుమార్ బట్టలు ఇస్త్రీ చేసి అరూరి రమేష్ కు ఓటు వేసి గెలిపించాలని రజకులను కోరారు.ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కామగోని రఘుపతి, డివిజన్ నాయకులు, లెంకల పెల్లి స్వామి, నరిశెట్టి చంద్రమౌళి, రాధారపు మల్లికార్జున్, గణిపాక స్వామి, గబ్బెట శ్రీనివాస్, కునమల్ల రవి, శ్రీపతి వేణు, కల్వచర్ల రవి, రానె రాజు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్‌ను (ఇండియా కూటమి)గెలిపించండి

**-రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు లక్ష్యంగా సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

సిపిఎం-సిపిఐ పార్టీలు బలపరుస్తున్న ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కోరుకుంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణంలో 300 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ర్యాలీ సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం నుండి ప్రారంభమై బైపాస్ రోడ్డు మీదుగా ఎన్.టి.ఆర్.సర్కిల్, ఇల్లందు క్రాస్‌రోడ్, జడ్పి సెంటర్, వైరా రోడ్డు, పాత బస్టాండ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎన్.ఎస్.టి.రోడ్డు, సరిత క్లినిక్ సెంటర్, నిర్మల్ హృదయ్ స్కూల్ మీదుగా సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని ప్రజలను, పార్టీ శ్రేణులను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్ష పార్టీలు కలిపి కాంగ్రెస్‌కు పూర్తి మద్ధతు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని, దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, అధిక ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లతో పాటు అన్ని ధరలు విపరీతంగా పెరిగి దేశంలో సంక్షోభం వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అండగా మోడీ వున్నారని తెలిపారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని ఓడిరచి రాజ్యాంగాన్ని, లౌకిక విధానాలను పరిరక్షించే ఇండియా కూటమి ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్. ప్రకాష్, నాయకులు బోడపట్ల సుదర్శన్, ఎస్ కె మీరా, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, హిమాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి ఎస్ఐ శ్రీకాంత్




**తరంగాలు-తలకొండపల్లి**

తలకొండపల్లి మండల కేంద్రంలోని పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛ గా ప్రశాంతంగా నిర్వహించేందుకు మే 11 శనివారం సాయంత్రం 6 గంటలకు నుండి 14 మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు శుక్రవారం కలెక్టర్ ,ఎస్ శ్రీకాంత్ తెలిపారు. వారి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండల ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కారణంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున శనివారం సాయంత్రం 6:00 నుండి తలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో మరియు పట్టణ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమావేశాలు గాని, సభలు గాని, ర్యాలీలు నిర్వహించడం గాని నిషిద్ధమన్నారు. జనం గుంపులు గుంపులుగా, అయిదుగురు కంటే ఎక్కువ సమూహంగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇంటింటి ప్రచార నిర్వహించడం కానీ, పదునైన ఆయుధాలు, కర్రలు, కత్తులు, రాళ్ల వంటివి వెంట తీసుకెళ్లడాన్ని నిషేధించామని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు

## తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్

**-పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేద్దాం**
**-ప్రశ్నించే గొంతులనుఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించుకుందాం పార్లమెంట్‌కు పంపిద్దాం**



**తరంగాలు-తలకొండపల్లి**

ఈరోజు నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతుగా కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామం, వెంకటాపూర్ గ్రామం, అంతారం గ్రామం, జూలపల్లి గ్రామం, తలకొండపల్లి గ్రామాలలో మరియు తలకనపల్లి మండల కేంద్రంలో లికల్వకుర్తి మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్ తో కలిసి మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ యాదవు టిఆర్ఎస్ మండల్ పార్టీ అధ్యక్షులు శంకర్ సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ మండల కేంద్రం సర్పంచ్ లలిత జ్యోతయ్య కొమ్ము శ్రీనివాస్ యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సింగల్ విండో డైరెక్టర్ లు వివిధ గ్రామాల వార్డు మెంబర్ సభ్యులు కార్యకర్తలు పెద్దలు యువకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## ప్రజల కోసం పనిచేసే వారినే ఎన్నుకోవాలి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు జాన్ వెస్లీ



**తరంగాలు-యాచారం**

యాచారం మండలం నక్కర్త మేడిపల్లి , తక్కల్లపల్లి గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ మద్దతుగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని ఉపాధి కూలీలు మరియు గ్రామంలో ప్రచారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు జాన్ వెస్లీ మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ మండల నాయకులు కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ కావలి జగన్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పోలే శివ తదితరులు పాల్గొన్నారు

# మతతత్వ శక్తులను ఓడిద్దాం

**-లౌకిక శక్తులను గెలిపిద్దాం**
**-ప్రత్యామ్నాయ పౌర సమూహం ఖమ్మం ప్రతినిధులు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

దేశ భద్రత, భవిష్యత్ దృష్ట్యా భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో మోడీ సారథ్యంలో వస్తున్న అప్రజాస్వామ్య బీజేపీ, ఆర్ఎస్ఎస్ లాంటి మతతత్వ శక్తులను ఓడించాలని ప్రత్యామ్నాయ పౌర సమూహం సంస్థ ప్రతినిధులు డాక్టర్ ఎం. ఎఫ్ గోపీనాథ్, డాక్టర్ వై.రవీంద్రనాథ్, రవిమారుత్, స్పర్శ భాస్కర్, మనోహర్ రాజు లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రస్తుత ఎన్నికలలో నియంతృత్వ, నిరంకుశ, మతతత్వ శక్తులను ఓడించి రాజ్యాంగ రక్షణకు పాటుపడే లౌకిక శక్తులను గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ చారిత్రాత్మక కర్తవ్యం నేడు అందరి మీద ఉందని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మరోసారి అధికారంలోకి రావడానికి కుటిల ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రజలకిచ్చిన 15 లక్షల రూపాయల నగదు జమ, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, రైతుల ఆదాయం




రెట్టింపు వంటి ప్రజా సమస్యలను బీజేపీ ప్రభుత్వం పరిష్కరించలేదని దుయ్యబట్టారు. రైతులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తే పాశవికంగా బీజేపీ ప్రభుత్వం అణిచి వేసిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యాపారవేత్తలకే అమ్మారని, తద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల లోనే 105 లక్షల కోట్ల అప్పులు చేసి దేశ ప్రజలను రుణగ్రస్తులుగా మార్చారని తెలిపారు. ఈ ప్రభుత్వం తిరిగి ఎన్నిక అయితే ప్రజలను మతాల పేరు, మీద కులాల పేరు మీద విభజించి విద్వేషాలు నింపి అశాంతికి గురిచేసే ప్రమాదం ఉందన్నారు. బీజేపీ విధానాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైన ఉపా లాంటి నియంతృత్వ చట్టాలను ప్రయోగిస్తున్నారని, ప్రతిపక్ష నాయకులు, ప్రజాస్వామికవాదులను జైళ్ళకు పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా, స్టాన్ స్వామి, ప్రభీర్ పురా?యస్థ లాంటి దేశం గర్వించదగిన మేధావులను సైతం బీజేపీ ప్రభుత్వం జైళ్లలో నిర్బంధించడం దారుణమని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక భావనలపైన తీవ్రమైన దాడి చేసిందని, రాజ్యాంగ స్వరూపాన్నే మార్చే సాహసం చేసిందని వాపోయారు. అందుకే రాజ్యాంగ పరిరక్షణకు పాటు పడే లౌకిక ప్రజాస్వామిక శక్తులను, పార్టీలను ఈ ఎన్నికలలో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే బీజేపీ పార్టీని, దానికి సహకరించే ఇతర పార్టీలను ఈ ఎన్నికలలో ఓడించాలని వారు కోరారు. ఇదే సందర్భంలో ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో చిర్రా రవి, దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్ లు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో చెల్లని రూపాయి...! వరంగల్ లో చెల్లుతుందా...!!

**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అధ్యక్షతన వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపే లక్ష్యంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేపట్టి కడియం కావ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయమే మనందరి లక్ష్యం అని, ఆ దిశగా ప్రతి ఒక్క కార్యకర్త యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందని, రాహుల్ గాంధీ నాయకత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వాళ్లనే మనం స్వేచ్ఛగా



బతకగలుగుతున్నామన్నారు.అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలని నరేంద్ర మోడీ చూస్తున్నాడు. బిజెపి పార్టీ రిజర్వేషన్లను తీసివేస్తా అంటున్నాడు మనం బీజేపీకి ఓటు వేస్తే మన బతుకులు ఆగం చేసుకున్నట్లే అన్నారు.వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ ఒక అవినీతి తిమింగళం మీ ఓటు తో ఈ భూ బకాసురుడు అరూరి రమేష్ ను వర్ధన్నపేట 14వ డివిజన్ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. కాని ఇప్పుడు మళ్ళీ రంగు మర్చి, వేషం మర్చి వస్తున్నాడు వర్దన్నపేటలో చెల్లని రూపాయి వరంగల్ లో చెల్లుతుందా అని అన్నారు.మా ఇంటి ఆడబిడ్డ, ఉన్నత విద్యావంతురాలు పార్లమెంట్లో మన సమస్యలపై గళం విప్పగల వ్యక్తి మన డాక్టర్ కడియం



కావ్య కి రేపు జరగబోయే ఎన్నికల్లో సీరియల్ నెంబర్.2 మీద ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సుధీర్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సాయి రెడ్డి, కీమా నాయక్, ఎన్ ఎస్ వి ఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాకేష్ యాదవ్, మిత్రపక్షాలు సిపిఐ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

**-స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో**
**-పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి...**
**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించిన వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య...**






**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, ఓటర్స్ వివరాలు, పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ఈవీఎం కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పి ఓ, ఓ పి ఓ, వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హోమ్ వోటింగ్ నిర్వహణ,సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్, సిసి టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్స్, పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు తదితర అంశాల పూర్తి సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య వివరించారు.శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. 'స్థానికేతరులు పార్లమెంట్ నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని, పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదని కలెక్టర్ వెల్లడించారు.ఎన్నికల పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట పేట అసంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని,ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని. 18 ఏళ్లు దాటిన వారు ఓటు హక్కు పొందాలని, దానిని వినియోగించుకోవాలని సూచిస్తూ జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, దినికితోడుగా ప్రతి అసంబ్లీ సెగ్మెంట్లో దివ్యంగ, మహిళ, మోడల్ పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేశామని తెలిపారు.ఇప్పటికే హోం ఓటింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా వచ్చే 48 గంటలు ఎఫ్ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాలతో అను నిత్యం పర్యవేక్షించడం తో పాటు ప్రతి మండలానికి ఒక క్విక్ రెస్పాన్స్ టీం లను నియమించడం జరిగిందన్నారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 98.29% ఓటర్స్ కు అందించామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12 గుర్తింపు కార్డులు గురించి తెలియజేశారు. ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఈ నెల 12న సాయంత్రానికే వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. 2126 మంది పీవోలు, 2126 మంది ఏపీవోలు, 4342 మంది ఓపీవోలకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పోలీసులు కూడా ఎన్నికల విధులకు రెడీగా ఉన్నారని.పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని,అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏఆర్‌వోలు తమ వద్దకు చేరిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారని చెప్పారు.వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించినవి ఏనుమాముల మార్కెట్ యార్డులో,స్టేషన్ఘన్పూర్, పాలకుర్తి భూపాలపల్లి, అసెంబ్లీ సెంటిమెంట్లకు సంబంధించినవి ఆయా సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ల నుండి, ప్రణాళిక బద్ధంగా 12న మధ్యాహ్నం నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేలా పక్క చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏడు సెగ్మెంట్లలో పోలింగ్ అనంతరం ఏడు సెగ్మెంట్లలోని ఈవీఎంలను ఏనుమాములలో గోడౌన్ లలో భద్రపరచడం జరుగుతుందని, ఈనెల 14వ తేదీన ఉదయం సాధారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్క్రిటిని చేయడం జరుగుతుందని, ఈనెల 14 నుండి గోడౌన్ నెంబర్ 18లో స్ట్రాంగ్ రూమును పోటీలో ఉన్న అభ్యర్థులు పరిశీలించుకో వచ్చని అన్నారు.ఏనుమాముల మార్కెట్ యార్డ్ గోడౌన్ లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ని 7 అసంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను,, ఏఆర్ ఓ ల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాటు,ఈ విఎం లను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు , భద్రత చర్యలు, విడియో గ్రఫీ, ఫైర్ సేఫ్టీ చర్యలు, తదితర విషయాల పై కలెక్టర్ వివరించారు.ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశామన్నారు.

**-సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ...**

సార్వత్రిక ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేందుకు పోలీసు, కేంద్ర బలగాలు ద్వారా పటిష్ట బందోబస్తు చేస్తున్నట్లు,

ఎలక్షన్ కమిషన్ వారి నియమ నిబంధనలు మార్గదర్శకాలకు అనుగుణంగా పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 8 కోట్ల 99 లక్షల 65 వేల 889 విలువ గల నగదు, బంగారం, మద్యం స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వచ్చే 48 గంటలు గట్టి నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో, స్ట్రాంగ్ రూం కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో నిరంతరం సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంలకు చేర్చి భద్రపరచడం తదితర అంశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో బందోబస్త్ ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ శ్రీనివాస్, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బందిఖానా నుండి దేశాన్ని రక్షించాలి.

**-బుక్ లెట్ ను ఆవిష్కరించిన...**
**-డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు...**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**



సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్ లెట్ ను మండల కేంద్రంలోని తన నివాసంలో సిపిఎం పార్టీ నాయకులతో కలిసి డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆవిష్కరించారు.అనంతరం మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ మోడీ బిజెపి 10 ఏళ్ల పాలనలో జనం సమస్యలు పట్టించుకోలేదన్నారు .వ్యవసాయం,పరిశ్రమలు దెబ్బతిని నిరుద్యోగం పెరిగిందని, అభివృద్ధికి ఆమెడ దూరంలో దేశం ఉందన్నారు. ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలకు బతకడం కష్టంగా మార్చారు.విద్యా ,వైద్యం కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడంతో సామాన్యుల బతుకు భారంగా మారిందన్నారు.దేశంలో దళిత ,మైనార్టీ, ఎస్టీలపై మహిళలపై దాడులు పెరిగాయి. వారి సంక్షేమం మరిచారు.మోడీ పాలనలో అవినీతి పెరిగింది.మతం ముసుగులో మతోన్మాదాన్ని పెంచి ప్రజల మధ్యన కుల మతాల మధ్యన అల్లర్లు సృష్టించి మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు.రాజ్యాంగాన్ని రద్దు చేస్తూ రాజ్యాంగ హక్కులను ప్రజలకు దూరం చేస్తుంది దేశాన్ని అభివృద్ధి చేస్తాడని ప్రజలు మోడీకి అధికారం ఇస్తే రాజ్యాంగ వ్యవస్థను బలహీన పరుస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారు.

ప్రజాస్వామ్య హక్కులు కావాలన్నా వారిపై దేశద్రోహ ముద్ర వేస్తూ జైలలో నిర్బంధించారు.వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతు భూములను లాక్కునే ప్రయత్నం చేసింది చేస్తుంది.జై కిసాన్ జై జవాన్ అంటూనే రైతులను, సైనికులను బిజెపి పొట్టన పెట్టుకుంటుందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ,టిఆర్ఎస్ లను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సిపిఎం మండల కార్యదర్శి లింగయ్య మాట్లాడుతూ గతంలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై అయినవోలు అభివృద్ధిని మరిచిన వారు జిల్లాను అభివృద్ధి చేస్తామని ఓట్లు అడగడం విడ్డూరంగా ఉందని బిజెపి, టిఆర్ఎస్ లపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కే నారాయణ రెడ్డి,గుండెకారి మహేందర్, నాయకులు గుండెకారి బాబురావు, మడిగే నాగరాజు, బొమ్మకంటి యాకయ్య,మహేందర్, ఏసీ రెడ్డి రాజిరెడ్డి,గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావ్య గెలుపు ఖాయం

**తరంగాలు/తొర్రూరు**




ఈనెల 13న జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి లతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్ దక్కదన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలని,కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు పాలకుర్తి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలువాల సోమయ్య,చిదిరాల రవి, పనికిర రమేష్, పుట్ట రాజు, సాయి రెడ్డి, అమల,కుమార్, ప్రవీణ్ రెడ్డి,వెలుగు మహేశ్వరి,అనిత,రాణి,యశోద, రోహిన్, సుధాకర్, ఉపేందర్, ఉప్పలమ్మ, కవిత పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా యువ నేతాజీ ఫౌండేషన్

**-దహన సంస్కారాలకోసం రూ.25వేలు ఆర్థిక సహాయం...**
**-దాతలకు కృతజ్ఞతలు తెలిపిన...**
**-ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు...**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్**




వరంగల్ జిల్లా రంగంపేటకు చెందిన కదారి జనార్ధన్ శుక్రవారం మృతి చెందాడు. కదారి జనార్ధన్ నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడం తో అంత్యక్రియలకు (దహన సంస్కారాలకు ) ఆర్థికంగా సహాయం చేయవలసిందిగా రంగంపేట చెందిన మునిగాల రాంప్రసాద్ యువ నేతాజీ ఫౌండేషన్ వారిని కోరారు. దీంతో ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) తమ వాట్సప్ సోషల్ మీడియా ద్వారా , వీరి కుటుంబానికి సహాయం చేయవలసిందిగా కోరారు .దాతలందరి సహకారంతో ముఖ్యంగా రక్తదాతలు , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు , వరంగల్ పోలీస్ శాఖ వారి సహకారంతో రూ.25 వేలు సేకరించారు.సేకరించిన నగదును దహన సంస్కరాల కోసం యువ నేతాజీ ఫోన్ చేసి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఎస్.కె ముస్తఫా , తూనం రాము , జాహ్నవి అనురూప , షేక్ వహీద్ అహ్మద్ , ప్రసాద్ , సృజన , మహేష్ , నగేష్ , చిరంజీవి , వెంకటేష్ , అశోక్ , నరేష్ , విక్రమ్ , రాకేష్ , రమేష్ , శ్రీనివాస్ , సంపత్ , కృష్ణ , ఆనంద్ , సుమన్ , విజయ్ , రాజేష్ పాల్గొనడం జరిగింది.

తరంగాలు
Tharangalu Daily News Paper

# మోదీ పై విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మి వేయడం ఒక్కటే

-ఉప్పుగల్లు లో ఉప్పొంగిన అభిమానం.
-సొంత ఊరిలో బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచారం.
-ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు.








**తరంగాలు ప్రతినిధి/జనగామ**

ప్రధాని మోదీ మీద విమర్శలు చేయడమంటే సూర్యుని మీద ఉమ్మి వేయడం ఒక్కటే అని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో అరూరి రమేష్ సొంత గ్రామం అయిన జనగామ జిల్లా, జాఫర్ ఘడ్ మండలం, ఉప్పుగల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అరూరి రమేష్ కి ఘన స్వాగతం పలికి పార్టీలకు అతీతంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అరూరి రమేష్ మాట్లాడుతూ..ప్రజాక్షేత్రంలోకి పోయే దమ్ము లేక బిజెపి రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని దుర్మార్గమైన ప్రచారాన్ని ఎత్తుకున్నారు నీచపు కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అని మండిపడ్డారు. అమలుగాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదు అన్నారు.ఆరు గ్యారెంటీలు 66 హామీలు 420 పనులు చేస్తామని చెప్పి ఒక ఫ్రీ బస్సు తప్ప ఏమీ ఇవ్వకుండా సిఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. కరెంటు కోతలు, పేలిపోతున్న ట్రాన్స్ఫార్మర్లతో మళ్ళీ పాత కాంగ్రెస్ పార్టీ పాలనను గుర్తుచేస్తుందన్నారు. ఐదు నెలలు గడిచిన.. తెలంగాణ ఆడబిడ్డలకు 2500 భృతి రాలేదు. కల్యాణ లక్ష్మికి లక్ష రూపాయలతో పాటుగా తులం బంగారం ఇవ్వలేదు. కాలేజీ అమ్మాయికి స్కూటీ రాలేదు. నాలుగు వేల రూపాయల పెన్షన్ అందడం లేదు. వికలాంగులకి 6 పెన్షన్ ఊసే లేదు. ఒక్క రూపాయి ఖర్చు లేని రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. వందల కోట్ల రూపాయల ఖర్చుపెట్టి సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానల్ లలో అబద్ధపు కథనాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.పేదల కోసం పనిచేసే పార్టీ ఒక బిజెపి మాత్రమే అని అన్నారు.రేవంత్ రెడ్డి మీకు దమ్ముంటే.. ఇచ్చిన హామీలు ఎప్పటిలోగా అమలు చేస్తావు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే.. నిధులు రావాలంటే.. బిజెపిని ఆశీర్వదించండి అని ప్రజలను కోరారు.కాంగ్రెస్ కి బిఆర్ఎస్ కి ఓటు వేస్తే జీరో వ్యాల్యూ.. ఉపయోగం లేదన్నారు. మీ ఊరు బిడ్డకు ఎంపి గా అవకాశం వచ్చింది అండగా ఉంటారని ఆశిస్తున్నానన్నారు.మీ కష్ట సుఖలలో తోడుగా ఉన్నవాడిని. కడియం శ్రీహరి నువ్వు ఎమ్మెల్యే కాకముందే నేను కాంట్రాక్టర్ ను.. నన్ను కాంట్రాక్టర్ చేసింది నువ్వు అని ప్రజలను నమ్మబలకడం కాదు.. నువ్వు ఎమ్మెల్యే గా గెలిపించండి అని డొక్కు స్కూటర్ వేసుకొని వచ్చి బతిమిలాడింది మర్చిపోయావా .. అయినా నమ్మిన వారిని వెన్నుపోటు పొడవడం లో నిన్ను మించిన వారు లేరు అని అన్నారు. కడియం శ్రీహరి ఇక్కడికి వచ్చి వర్ధన్నపేట లో అరూరి రమేష్ ఓడిపోయాడు అని చెప్తున్నావు కదా.. నన్ను వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ గెలుపు కోసం పని చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు..? నేను గెలిస్తే ఎక్కడ మంత్రి అవుతానో అని నమ్మకం ద్రోహం చేసింది నువ్వు కదా అని ప్రశ్నించారు.కడియం శ్రీహరి నిన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలు తిరస్కరించారు.. నువ్వా నా గురించి మాట్లాడేది అని హితువు పలికారు.మీ ఊరు బిడ్డను, బయటి వ్యక్తులు మనకు అవసరంలేదు అని,మీకోసం 24 గంటలు కష్టపడే వ్యక్తిని నేను..నన్ను నిండు మనసుతో ఆశీర్వదించండి, మన ఊరు మనం అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాటయోధుడు బొమ్మల కట్టయ్య





-ఘనంగా మూడో వర్ధంతి కార్యక్రమం...



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద గల మహనీయుల విగ్రహాల వద్ద బికే ఫౌండేషన్ బొమ్మల అంబేద్కర్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటయోధుడు బొమ్మల కట్టయ్య మూడో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ బండ ప్రకాష్, ఘన్పూర్ ఎమ్మెల్యే ,మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య , ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు , గౌడ రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరై బొమ్మల అత్తయ్య విగ్రహాని పూలమాలలు సమర్పించి బుద్ధివందనం గావించి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల మదిలో చిరస్మరణీయంగా నిలిచిన నిర్మల హృదయులు, నిరంబదరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన కోసం అహర్నిశలు కృషిచేసి బౌద్ధ మార్గాన్ని దిక్సూచిగా.. ఆశయం సామాజిక ఉద్యమకారుడు అమరజీవి మహనీయుడు ఆదర్శ పురుషుడు కారణజన్ముడు దళిత, గిరిజన ,బడుగు, బలహీన మహిళా హక్కుల ఆశాజ్యోతి నిస్వార్ధ ప్రజాసేవకుడు దర్శనీకుడు దళిత ఉద్యమంలో ధ్రువతార అందరి ఆప్తులు దళిత వర్గాల ఆప్త బంధువు అభినవ అంబేద్కర్ కీర్తిశేషులు బొమ్మల కట్టయ్య అని కొనియాడారు. వారు అంబేద్కర్ ఉద్యమంలో ఎనలేని సేవలు అందించి ఎన్నో మండలాలు ,గ్రామాలలో విస్తరించి అంబేద్కర్ వాదాన్ని అనువనువుగా నా ప్రజల్లో నింపే విధంగా ముందుకు తీసుకుపోతూ అదే విధంగా భారతీయ బౌద్ధ మహాసభనువిస్తరించి అది ఆయన జీవన విధానంగా ఉమ్మడి జిల్లాల నుండి ఉమ్మడి రాష్ట్రాల నుండి జాతీయస్థాయి నేతగా ఎదిగి ఎన్నో ప్రజా కార్యక్రమాలు నిర్వహించి ఎన్నో ప్రజా సంఘాలతో ఎన్నో కార్యక్రమాలు ధర్నాలు ఎంతగానో సేవలు అందించిన గొప్ప మహానీయుడు బొమ్మల కట్టయ్య అని అన్నారు. అటువంటి మహానీయుడు మనందరికీ దూరమై సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఆయన ఆశయాల కోసం అహర్నిశలు మనమందరం పాటుపడి అంబేద్కరిజాన్ని, బుద్ధిజాన్ని ముందు తీసుకపోయి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు రాజమణి, సుజాత ,శంకర్ ,గౌతం ,నిశాంత్ ,సిద్ధు, రవితేజ ,ఎస్సీ స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ ఎర్రగడ్డ స్వామి,



పిడిఎఫ్ అధ్యక్షులు రౌతు రమేష్, భవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం, కడారి కుమార్, బిఎస్పి నాయకులు కృష్ణస్వామి, అంకేశ్వర్ కుమార్, ఎల్లయ్య, రైల్వే యూనియన్ నాయకులు కౌంటర్ నరసింహ , నాగపురి రాజలింగం, స్థానిక నాయకులు వంగరి కోటి ,మధుసూదన్ ,మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్‌నే ఆశీర్వదించండి

-వీడియో సందేశంలో సిఎం రేవంత్ వినతి



**తరంగాలు-హైదరాబాద్**

సార్వత్రిక సమరానికి మరి కొన్ని గంటలే మిగిలి ఉన్న వేళ.. సీఎం రేవంత్ రెడ్డి ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటానికి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని, ఇండియా కూటమిని గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. 'ఇవి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి జరుగుతున్న ఎన్నికలు. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని రాశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రిజర్వేషన్ల వల్లే పురోగమన దిశలో పయనించారు. రాజ్యాంగం మార్చాలని బీజేపీ కుట్ర చేస్తోంది. రిజర్వేషన్ల రహిత దేశంగా మార్చాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ప్రపంచ దేశాలతో పోటీ పడాల్సిన భారత్ బీజేపీ కుట్రలకు బలి అవుతోంది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఆశీర్వదించండి' అని రేవంత్ కోరారు.

# మత తత్వ బిజెపి దాన్ని బిటీమ్ అయిన బి.ఆర్.యస్ లను తెలంగాణ నుండి తరిమికొట్టండి

-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్





**తరంగాలు /మహబూబాబాద్**

భారత దేశంలో జరుగుతున్న పద్దెనమీదోవ లోక్ సభ ఎన్నికలు రెండు పార్టీల మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు= మనువాద మతోన్మాద పాసిజానికి దానికి సారధ్యం వహిస్తున్న ఆర్ ఎస్ ఎస్ అనుబంధ బీజేపీ కి ప్రవేటికరణకు ప్రజాస్వామ్య పరిరక్షణకు నరేంద్ర మోడి నుండి దేశాన్ని కాపాడుకోవటం కోసం జరుగుతున్న ప్రత్యేకమైన ఎన్నికలుగా భావించి లౌకిక వాదానికి బడుగు బలహీనర్గాల మరియు దేశ ప్రజల హక్కులను కాపాడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టితో గెలిపించి ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించి భారత రాజ్యాంగాన్ని మానవ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలని, దళిత గిరిజనుల పై జరుగుతున్న దాడులు ఆత్యచారాలు అదేవిదంగా మణిపుర్ లో మానవత్వం మంట కలసి నడి రోడ్డు మీద అభం శుభం తెలియని మహిళలను వివస్త్రణ చెస్తే నోరు మెదపని మోడీ కి దేశాన్ని పాలించే అర్హత లేదని మహబూబాబాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బాలరాం నాయక్ ను అత్యదిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని, రాహూల్ గాంధీ ప్రధాన మంత్రి ఖాయమని బలరాం నాయక్ కేంద్ర మంత్రి అయి మన ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తారని కాంగ్రెస్ జిల్లా అదికార ప్రతినిధి అందరివాడు భూక్యా బాలు నాయక్ ప్రజలను వేడుకొన్నారు ఈ యొక్క ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు బానోత్ ప్రసాద్ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రంజిత్ తెలంగాణ ఉద్యమ కారులు గూగులోత్ డివోజీ నాయక్ అల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ బాలాజీ నాయక్, అంగోతు భీముడు నాయక్ తేజవాత్ శంకర్ నాయక్ , భూక్య సురేందర్ నాయక్, జి. వేణు నాయక్ , జైవాసు తదితరులు పాల్గొన్నారు



# పూజ సరికొత్త ప్రయాణానికి సిద్ధం



దక్షిణాదితోపాటు.. ఇటు బాలీవుడ్‌లోనూ ఇప్పటికే తానెంటో నిరూపించుకుంది కథానాయిక పూజా హెగ్డే. గతేడాది 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' చిత్రంతోనే సరిపెట్టుకున్న ఈ భామ.. ఇప్పుడు ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఆమె, అహాన్ శెట్టి జంటగా నటిస్తున్న చిత్రం 'సంకీ'. అద్నాన్ షేక్, యాసిర్ ఝూ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. 'ఈ సినిమాతో పూజా హెగ్డే సరికొత్త ప్రయాణం ఆరంభం కానుంది. జూన్‌లో ఈ సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా ఈ సినిమాకు కీలకమైన యాక్షన్ సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. దీని కోసం ముంబయిలో భారీ బ్జడెట్‌తో సెట్‌ను సిద్ధం చేసింది చిత్రబృందం. ఇందులో అహాన్, పూజ మధ్య కెమిస్ట్రీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండబోతుంద'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రేమకథా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల




# బాహుబలి..యానిమేటెడ్ సీరిస్

## ప్రత్యేక వీఇయో సందేశం ఇచ్చిన రాజమౌళి

భారత సినిమా స్థాయిని పెంచిన 'బాహుబలి' తాజాగా యానిమేటెడ్ సిరీస్‌గా ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. మే 17 నుంచి డిస్నీహాట్‌స్టార్ వేదికగా ఇది ప్రసారం కానుంది. ఈ సందర్భంగా రాజమౌళిఇన్‌స్టా వేదికగా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసి అభిమానులకు సందేశమిచ్చారు.'బాహుబలి సిరీస్‌ను ఇంకా కొనసాగించండి అని ఎన్నోమంది అభిమానులు అడిగారు. వారందరి కోసం 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్'ని రూపొందించడం చాలా సంతోషంగా ఉంది. ది లెజెండ్ ఆఫ్ హనుమాన్‌కు పనిచేసిన గ్రాఫిక్ ఇండియాతో కలిసి దీన్ని రూపొందించాం. 9 ఎపిసోడ్‌లతో ఈ సిరీస్ మీ ముందుకు వస్తోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. మీ అందరికీ ఇది నచ్చుతుందని ఆశిస్తున్నా' అని చెప్పారు. ఈ సిరీస్ తెలుగుతో పాటు మరో ఆరు భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇక ఇటీవల మీడియా సమావేశంలో రాజమౌళి ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ.. 'బాహుబలిని థియేటర్‌లో దాదాపు 10 కోట్ల మంది మాత్రమే చూశారు. మిగతా వాళ్లు టెలివిజన్, ఓటీటీలో చూసి ఉంటారు. ప్రతిఒక్కరూ సినిమాను ఏదో ఒక మాధ్యమం ద్వారా చూస్తారు. అందరూ రెగ్యులర్ సినిమాలు మాత్రమే చూడరు. కేవలం యానిమేషన్ మూవీలను మాత్రమే ఆస్వాదించే వాళ్లూ ఉంటారు. ఆ ఆలోచనతోనే బాహుబలి యానిమేటెడ్ సిరీస్‌ను తీసుకొస్తున్నాం' అని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి.. మహేశ్ బాబు ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన సన్నద్ధమవుతున్నారు. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.



# ఆదా శర్మ ఆస్తులు తెలిస్తే మైండ్ బ్లాంకే..

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన హార్ట్ ఎటాక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఆదా శర్మ. మొదటి సినిమాతోనే కుర్రాళ్ల గుండెలను దొచేసిన ఈ బ్యూటీకి తెలుగులో అంతగా అవకాశాలు మాత్రం రాలేదు. దీంతో పలు చిత్రాల్లె సెకండ్ హీరోయిన్?గా కనిపించింది. 2023లో వచ్చిన హిట్ సినిమా 'ది కేరళ స్టోరీ' మూవీతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. ఇందులో అదా శర్మ ప్రధాన పాత్రలో కనిపించింది. విడుదలకు ముందే వివాదాస్పదంగా నిలిచిన ఈ సినిమాలో తనదైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది ఆదా శర్మ. 2023లో వచ్చిన హిట్ సినిమా 'ది కేరళ స్టోరీ' మూవీతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. ఇందులో అదా శర్మ ప్రధాన పాత్రలో కనిపించింది. విడుదలకు ముందే వివాదాస్పదంగా నిలిచిన ఈ సినిమాలో తనదైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది ఆదా శర్మ. ఇప్పటివరకు ఆదా శర్మ రూ. 10 నుంచి 12 కోట్ల వరకు సంపాదించినట్లుగా తెలుస్తోంది. అలాగే ముంబైలో విలాసవంతమైన ఫ్లాట్ కొనుగోలు చేసింది. ఇప్పుడిప్పుడే తన సినిమాలకు రెమ్యునరేషన్ పెంచే ఆలోచనలో ఉంది ఆదా శర్మ. సోషల్ మీడియాలో ఆదా శర్మ చాలా యాక్టివ్. నిత్యం లేటేస్ట్ క్రేజీ ఫోటోస్, వీడియోస్ షేర్ చేస్తూ అభిమానులకు టచ్ లో ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. అలాగే ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ ఇండస్ట్రీలోనే సెటిల్ అయ్యింది.



# కాబోయే వాడిలో కచ్చితంగా ఆ ఒక్క క్వాలిటీ ఉండాల్సిందేనంట..

సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన వన్ నేనొక్కడినే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ కృతి సనన్. కానీ ఆ తర్వాత అంతగా ఆఫర్స్ రాకపోవడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడే బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ చేస్తూ స్టార్ డమ్ అందుకుంది. చాలా కాలం తర్వాత ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమాతో మరోసారి తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో సీత పాత్రలో అద్భుతమైన నటనతో మెప్పించింది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉన్నా ఈ బ్యూటీ గురించి నిత్యం ఏదోక వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ తనకు కాబోయే భర్త గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. అలాగే అతడిలో ఎలాంటి క్వాలిటీస్ ఉండాలనే విషయాలను వివరించింది. 'నాకు కోరికలు చాలా తక్కువ. ఇది కావాలి.. అది కావాలని అడగను. ఎందుకంటే ఇలాంటి కోరికలు ఉంటే మనం చాలా ఒత్తిడికి లోనవుతాము. మనకు కావాల్సింది నిజానికి భిన్నంగా ఉంటుంది. నాకు అలాంటి వ్యక్తి కావాలని కోరుకుంటాను కావచ్చు. కానీ వాస్తవంలో నాకు అతడి నుంచి కేవలం సింప్లిసిటీ, నిజాయితీ మాత్రమే ఉండాలి. అలాగే నన్ను ఎక్కువగా నవ్వించాలి. నన్ను.. నా పనిని గౌరవించే వారితో గంటల తరబడి మాట్లాడగలను. ఇలాంటి విషయాలను అతడు గౌరవించాలి. నా ఆలోచనలతో ఎవరైన సరిగ్గా సరిపోతారని నేను భావించను. కానీ ఎల్లప్పుడు నన్ను సురక్షితంగా చూసుకోవాలి" అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కృతి సనన్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి. కృతి ఇటీవల క్రూ సినిమాలో నటించింది. ఇందులో టబు, కరీనా కపూర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇప్పుడు ఈ సినిమా విజయాన్ని ఎంజాయ్ చేస్తుంది. అలాగే కాజోల్ నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ మూవీ దో పట్టిలో నటిస్తుంది. ఈ సినిమాతో అటు నిర్మాతగానూ మారింది. త్వరలోనే ఈ మూవీ విడుదల కానుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**